ఇంకొకరు అంగీకరించడం ఈవిధంగా శ్రేష్ట కర్మ చేయడానికి నిమిత్తంగా అవ్వండి. ఎందుకు? ఏమిటి? అనటం లేదు కదా! అలాగే అంటున్నారు కదా! ఈవిధంగా అందరు తేలికగా అయిపోతే ఎలా ఉంటుంది. అందరూ ఎగిరే పక్షి అయిపోతారు. ఈరోజు ఇక్కడ, రేపు అక్కడ ఉంటారు. ఏవిధంగా అయితే పక్షి ఒక్కొక్కసారి ఒక కొమ్మపైన, ఇంకొకసారి ఇంకొక కొమ్మపైన కూర్చుంటుంది. ఇలా ఎగిరే పక్షిగా అయిపోతారు. ఏ కొమ్మపైన కూర్చుంటే అదే మీకు ఇల్లు. ఈవిధమైన సంస్కారం నింపుకోవాలి. ఈవిధంగా అందరు నేర్చుకున్నారు కదా! ఎప్పుడైనా ఆజ్ఞ రాగానే ఎందుకు? ఏమిటి? అనరు కదా! సేవాస్థానం అని అంటున్నారు కదా మరి సేవాస్థానం అంటే అర్థం ఏమిటి? ఎప్పుడు ఏ సేవాకేంద్రాన్ని ఇల్లు అని అనరు కదా! కుటుంబంలో ఉండేవారికైనా బ్రాహ్మణులుగా అయిన తర్వాత ఆ ఇల్లు కూడా సేవా స్థానం. సేవాస్థానం అంటే సేవ కొరకు ఉన్న స్థానం. ఎక్కడ సేవ ఉన్నా అక్కడికి వెళ్ళాలి. ఇల్లు అనుకుంటే వదలడం కష్టమౌతుంది. సేవా స్థానమైతే ఎక్కడ సేవ ఉన్నా అది సేవాస్థానం. ఈవిధంగా అందరూ ఎవరెడిగా అవ్వండి. మంచిది.

## పిల్లలనుండి యజమానిగా అవ్వండి ....... 9-12-85

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క శక్తి సేనని చూస్తున్నారు. ఈ ఆత్మికశక్తి సేన మాయని, విశ్వాన్ని జయించారా? అని. మనస్సుని జయించడం అంటే మనస్సు యొక్క వ్యర్ధ సంకల్పాలను, వికల్పాలను జయించడం. ఇలా వీటిని జయించిన పిల్లలే విశ్వ రాజ్యాధికారిగా అవుతారు. అందువలనే మనస్సుని జయించినవారే విశ్వాన్ని జయించగలరు అనే మహిమ ఉంది. ఎంత ఈ సమయంలో సంకల్పశక్తి అంటే మనస్సుని స్వ - అధికారంలో పెట్టుకుంటారో అంతగానే విశ్వరాజ్యాధికారి అవుతారు. ఇప్పుడు ఈ సమయంలో మీరు ఈశ్వరుని పిల్లలు మరియు ఇప్పుడు పిల్లలుగా ఉన్నవారే విశ్వానికి యజమాని అవుతారు. పిల్లలుగా కాకుండా యజమానిగా కాలేరు. హద్దు యొక్క యజమాని స్థితి యొక్క నషాని సమాప్తి చేసుకుని పిల్లలుగా అవ్వాలి. అప్పుడే పిల్లల నుండి యజమానిగా అవుతారు. అందువలన భక్తి మార్గంలో కూడా ఏ దేశం యొక్క యజమాని అయినా, వారి కుటుంబం యొక్క యజమాని అయినా కానీ బాబా ముందు అందరు " మేము నీ పిల్లలం" అంటూ ప్రార్ధన చేస్తారు. నేను ఫలానా యజమానిని అని అనరు. బ్రాహ్మణ పిల్లలయిన మీరు కూడా బాబాకి పిల్లలుగా అవుతున్నారు. అందువలనే ఇప్పుడు కూడా నిశ్చింతాచక్రవర్తులుగా అవుతున్నారు. "పిల్లల నుండి యజమానులం అనే ఈ స్మృతి సదా నిరహంకారి, నిరాకారి స్థితిని అనుభవం చేయిస్తుంది. బాబాకి పిల్లలుగా అవ్వటం అంటే హద్దు యొక్క జీవితం పరివర్తన అవ్వాలి. ఎప్పుడైతే బ్రాహ్మణులుగా అయ్యారో బ్రాహ్మణ జీవితం యొక్క మొదటి పాఠం ఏమి చదువుకున్నారు? పిల్లలు బాబా అన్నారు మరియు బాబా పిల్లలు అన్నారు. ఈ ఒక్క మాట యొక్క పాఠం జ్ఞానస్వరూపంగా చేస్తుంది. పిల్లలు అనే ఈ ఒక్క మాట ద్వారా ఈ విశ్వం యొక్క జ్ఞానమే కాకుండా మూడు లోకాల యొక్క జ్ఞానం చదువుకున్నారు. ఈ ప్రపంచంలో ఎంత జ్ఞానం


Created by Universal Document Converter

తెలిసిన వారైనా మూడు లోకాల యొక్క జ్ఞానం తెలుసుకోలేరు. ఒక్క మాట యొక్క పాఠం చదువుకున్న మీ ముందు ఎంత జ్ఞానసాగరులైనా తెలివితక్కువ వారే! ఈవిధంగా మాస్టర్ జ్ఞానస్వరూపంగా ఎంత సహజంగా అయ్యారు. బాబా మరియు పిల్లలు ఈ ఒక్క మాటలో అన్నీ నిండి ఉన్నాయి. ఎలాగైతే బీజంలో మొత్తం వృక్షం అంతా నిండి ఉంటుందో అలాగే పిల్లలుగా అవ్వటం అంటే సదాకాలికంగా మాయ నుండి రక్షించుకోవడం. మాయ నుంచి రక్షించుకోవాలి అంటే మేము పిల్లలం అని సదా ఈ స్మృతిలో ఉండండి. సదా ఇదే స్మృతి ఉంచుకోండి. పిల్లలుగా అయ్యాము అంటే రక్షింపబడ్డాము అని. ఈ పాఠం కష్టమా? సహజమే కదా! అయినప్పటికీ ఎందుకు మర్చిపోతున్నారు? కొంతమంది పిల్లలు మరిచిపోవాలి అని అనుకోవటం లేదు కానీ మరచిపోతున్నాము అని అంటున్నారు. ఎందుకు మర్చిపోతున్నారు? చాలా సమయం యొక్క సంస్కారం, పాత సంస్కారం అని అంటున్నారు కానీ ఎప్పుడైతే మరజీవ అయిపోయారో చనిపోయిన తరువాత ఏమి చేస్తారు? అగ్ని సంస్కారం చేస్తారు కదా! పాత వాటిని సంస్కారం చేసారు అప్పుడే క్రొత్త జన్మ తీసుకున్నారు. ఎప్పుడైతే దహనం చేసేసారో అప్పుడు పాత సంస్కారాలు ఎక్కడి నుండి వచ్చాయి? శరీరాన్ని దహనం చేస్తే నామ రూపాలు ఉండవు. ఒకవేళ ఎవరైనా ఫలానా వారు అని అంటే వారు ఉండేవారు ఇప్పుడు లేరు అని చెప్తారు. శరీరం దహనం చేసిన తర్వాత శరీరం సమాప్తి అయిపోతుంది. మరి బ్రాహ్మణ జీవితంలో ఏమి దహనం చేయాలి? శరీరం అయితే అదే. కానీ పాత సంస్కారాలని, పాత స్మృతులని, స్వభావ సంస్కారాలని దహనం చేస్తున్నారు. అప్పుడే మరజీవ అంటారు. ఎప్పుడైతే దహనం చేసేసారో అప్పుడు పాత సంస్కారాల ఎక్కడ నుండి వస్తాయి? ఒకవేళ దహనం చేసిన మనుష్యులు మరలా మీ ఎదురుగా వస్తే ఏమంటారు? భూతం అంటారు కదా!అలాగే ఇక్కడ కూడా పాత సంస్కారాలను దహనం చేసిన తర్వాత మరలా మేల్కొంటే వాటిని ఏమంటారు?దీనిని కూడా మాయ యొక్క భూతం అని అంటారు కదా! భూతాలను పారద్రోలుతారు కదా! వాటి గురించి వర్ణన కూడా చేయరు. మీరు పాత సంస్కారాలు అంటూ మిమ్మల్ని మీరు మోసం చేసుకుంటున్నారు. ఒకవేళ మీకు పాత విషయాలు ఇష్టంగా అనిపిస్తే చాలా పురాతనమైన ఆది సంస్కారాలని జ్ఞాపకం చేసుకోండి. ఇవి మధ్య కాల సంస్కారాలు.పురాతనమైనవి కావు. మీరు మధ్య వాటిని జ్ఞాపకం చేయటం అంటే అలజడి అవ్వటం. అందువలన ఎప్పుడు కూడా ఈ బలహీన విషయాలు ఆలోచించకండి. సదా ఇవే రెండు మాటలు జ్ఞాపకం ఉంచుకోండి - పిల్లల నుండి యజమానిగా అవ్వాలి అని. పిల్లలం అనే స్మృతి ద్వారానే యజమానులం అని స్మృతి స్వతహాగా వస్తుంది. పిల్లలుగా అవ్వటం రావటంలేదా?

పిల్లలుగా అవ్వండి అంటే అన్ని బరువుల నుండి తేలికగా అవ్వండి. అప్పుడప్పుడు నాది, అప్పుడప్పుడు నీది - ఇదే కష్టంగా చేస్తుంది. ఏదైనా కష్టం వచ్చినప్పుడు నీ పని నువ్వే చేయాలి అంటున్నారు. మరియు సహజమైనది అయినప్పుడు నాది అంటున్నారు. “నాది” అనేది సమాప్తి అవ్వడం అంటే పిల్లలు నుండి యజమానిగా అవ్వటం. బాబా బీదవారిగా అవ్వండి అని చెప్తున్నారు. ఈ శరీర రూపి ఇల్లు కూడా మనది కాదు. ఇది అద్దెకు లభించింది. కేవలం ఈశ్వరీయ సేవకి బాబా అద్దెకు ఇచ్చారు, నిమిత్తంగా చేసారు. ఇది ఈశ్వరుని తాకట్టు వస్తువు. మీరు అన్నీ నీవేనంటూ బాబాకి ఇచ్చేసారు. ఈ ప్రతిజ్ఞ చేసారు కదా లేక మర్చిపోయారా? సగం, నీది, సగం నాది అని ప్రతిజ్ఞ చేసారా? ఒకవేళ నీది అని చెప్పి నాదిగా భావించి కార్యంలో ఉపయోగిస్తే ఏమౌతుంది?

Created by Universal Document Converter

దాని ద్వారా సుఖం లభిస్తుందా? సఫలత లభిస్తుందా? అందువలన తాకట్టుగా భావించి నీది అని భావించి నడిస్తే పిల్లల నుంచి యజమాని అయ్యి సంతోషంలో స్వతహాగానే ఉంటారు అర్ధమైందా! ఈ ఒక్క పాఠం పక్కాగా ఉంచుకోండి. పాఠం పక్కాగా చేసుకున్నారా? లేక మీ మీ స్థానాలకి వెళ్ళి మర్చిపోతారా? మర్చిపోనివారిగా అవ్వండి!

సదా ఆత్మిక నషాలో ఉంటూ పిల్లలు నుండి యజమానిగా అయ్యే పిల్లలకు, సదా పిల్లవాని స్థితి అంటే నిశ్చింత చక్రవర్తి యొక్క స్మృతిలో ఉండే వారికి, సదా లభించిన తాకట్టు వస్తువుని నిమిత్తంగా అయ్యి సేవలో ఉపయోగించే పిల్లలకు, సదా క్రొత్త ఉత్సాహం, క్రొత్త ఉల్లాసంలో ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సత్యమైన సేవాధారి యొక్క గుర్తులు.....11-12-85

సదా దాత శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు స్నేహ సాగరుడైన బాప్‌దాదా తన యొక్క స్నేహి పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డలో మూడు విశేషతలు చూస్తున్నారు. ప్రతీ ఒక్క బిడ్డ మూడు విశేషలతలో ఎంతవరకు సంపన్నంగా అయ్యారు అని. ఆ మూడు విశేషతలు 1. స్నేహం 2. సహయోగం అంటే సహజ యోగం మరియు 3.శక్తి స్వరూపం అంటే నడుస్తూ, తిరుగుతూ చైతన్య లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్. ప్రతి సంకల్పం, మాట, కర్మ ద్వారా ఈ మూడు స్వరూపాలు ప్రత్యక్ష స్వరూపంలో అందరికి అనుభవం అవ్వాలి. కేవలం స్వయానికే కాదు. ఇతరులకి కూడా ఈ మూడు విశేషతలు అనుభవం అవ్వాలి. ఏవిధంగా అయితే బాబా స్నేహ సాగరుడో అదేవిధంగా మాస్టర్ సాగరుని ముందు జ్ఞాని లేక అజ్ఞాని ఆత్మలు వచ్చినప్పుడు స్నేహాన్ని అనుభవం చేసుకోవాలి. స్నేహం యొక్క మాస్టర్ సాగరుని యొక్క అలలు స్నేహం యొక్క అనుభూతిని చేయిస్తాయి. ఎలా అయితే, లౌకిక ప్రకృతి యొక్క సముద్రం ఒడ్డుకి ఎవరు వెళ్ళినా కానీ శీతలత, శాంతి యొక్క అనుభవాన్ని స్వతహాగానే చేయిస్తుంది అదేవిధంగా మాస్టర్ స్నేహసాగరుని ద్వారా ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి అవ్వాలి. సత్యమైన స్నేహం యొక్క ప్రాప్తి స్థానానికి చేరుకున్నాము అని అనుభవం చేసుకోవాలి. ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి, ఆత్మిక సువాసన వాయుమండలంలో అనుభవం అవ్వాలి. బాబాకి స్నేహి అయ్యాము అని అందరు చెప్తారు, బాబాకి కూడా తెలుసు అందరికీ బాబాపై స్నేహం ఉంది అని. కానీ ఇప్పుడు స్నేహం యొక్క సువాసనని విశ్వంలో వ్యాపింపచేయాలి. ప్రతి ఆత్మకి ఈ సువాసన యొక్క అనుభవం చేయించాలి. ప్రతి ఒక్క ఆత్మ వీరు శ్రేష్ఠ ఆత్మ అని వర్ణన చేయాలి. కేవలం బాబాకి స్నేహిగా అవ్వటం కాదు, సర్వులకు సదా స్నేహిగా అవ్వాలి. ఈ రెండు అనుభూతులు సర్వులకి మరియు సదా ఎప్పుడైతే అవుతాయో అప్పుడే మిమ్మల్ని మాస్టర్ స్నేహసాగరులు అని అంటారు. ఈ రోజుల్లో ప్రపంచంలో ఆత్మలు సత్యమైన ఆత్మిక స్నేహం యొక్క ఆకలితో ఉన్నారు. స్వార్థం యొక్క స్నేహం చూసి చూసి ఆ స్నేహం ద్వారా మనస్సు అతీతం అయిపోయింది. అందువలన ఆత్మిక స్నేహం యొక్క కొన్ని ఘడియలు అనుభూతి


Created by Universal Document Converter